# లంచం వ్యతిరేక, అవినీతి వ్యతిరేక (ఎబీఎసీ) విధానం

(పాలసీ నెం. 03.02.01/P-02/R1)

| రివ్. | తేదీ | జారీచేసిన వారు |
|---|---|---|
| 01 | 03.01.2022 | చీఫ్ ఎథిక్స్ కౌన్సిలర్ (సీఈసీ) |

# లంచం వ్యతిరేక, అవినీతి వ్యతిరేక (ఎబీఎసీ) విధానం

విషయసూచిక


I. ఉద్దేశం

II. పరిధి, వర్తింపు

III. విధాన ప్రకటన

IV. నిర్వచనాలు

V. సాధారణ నియమాలు

VI. బాధ్యతలు

VII. కమ్యూనికేషన్స్, శిక్షణ

VIII. లంచం ఇవ్వాల్సిన లేదా సదుపాయ చెల్లింపు తప్పనిసరైనప్పుడు

IX. ఆందోళనలు, దర్యాప్తులు నివేదించడం

X. జరిమానాలు

XI. ఎబీఎసీ విధానంలో సవరణలు

అనుబంధం A – సంబంధిత నియమాలు

అనుబంధం B – ఎర్ర జెండా సూచికలు

అనుబంధం C – ఉద్యోగి ప్రకటన ముసాయిదా

## I. ఉద్దేశం

a. టాటా కోడ్ ఆఫ్ కండక్ట్ 2015 ("TCOC")లో పేర్కొన్న ప్రధాన సూత్రాలలో ఒకటి ఇది: 'అత్యున్నత నైతిక ప్రమాణాలకు అనుగుణంగా మా వ్యాపారాలను నిర్వహించడానికి మేము కట్టుబడి ఉన్నాము. లంచం లేదా అవినీతిని మేము ఏ రూపంలోనూ సహించము. మేము చేసే ప్రతీ చర్యలోనూ ఈ నిబద్ధత బలంగా కనిపిస్తుంది."

b. టాటా ప్రాజెక్ట్స్ లిమిటెడ్ ("కంపెనీ" ), TCOCని స్వీకరించి, వృత్తిపరంగా, న్యాయబద్ధంగా, నిజాయితీతో వ్యవహరించేందుకు అలాగే అది ఎక్కడ కార్యకలాపాలు నిర్వహించినా, సంబంధాలు కలిగిన ఉన్నా లంచం, అవినీతిని ఎదుర్కొనేందుకు తగిన ప్రక్రియలను అమలు చేసేందుకు డానికి కట్టుబడి ఉంది. ప్రైవేట్ లేదా ప్రభుత్వ అధికారులు, కస్టమర్లు, సరఫరాదారులు సహ్ ఎవరైనా వ్యక్తికి బహుమతులు లేదా ప్రలోభాలు అందించడం లేదా తీసుకోవడాన్ని నిషేధించే అన్ని దేశీయ, విదేశీ చట్టాలకు అనుగుణంగా ఉంటుంది.

c. లంచం వ్యతిరేక, అవినీతి నిరోధక విధానం ("ఎబీఎసీ విధానం") ఉద్దేశం లంచం, సులభతర చెల్లింపులు లేదా అవినీతికి సంబంధించిన ఏదైనా కార్యాచరణ లేదా ప్రవర్తనను నిరోధించడానికి మార్గదర్శక సూత్రాలు, తగిన విధానాలను రూపొందించడం.

d. మా కంపెనీ ఉద్యోగులందరూ సందేహాస్పద లావాదేవీలు, ప్రవర్తన లేదా తీరు గుర్తించి అటువంటి ప్రవర్తన లేదా తీరుతో వ్యవహరించడానికి రూపొందించిన విధానాలకు అనుగుణంగా వాటి నమోదు చేయడానికి, అనుసరించడానికి చర్యలు తీసుకోవాలి.

## II. పరిధి, వర్తింపు

a. ఈ ఏబీఎసీ విధానం మా కంపెనీ, కంపెనీ చేపట్టే లేదా కంపెనీ కోసం చేపట్టే ప్రత్యక్ష, పరోక్ష కార్యకలాపాలన్నింటికీ వర్తిస్తుంది. ఈ ఎబీఎసీ విధానాన్ని అనుసరించాలని అనుబంధ సంస్థలు, అసోసియేట్లు, జాయింట్ వెంచర్ల బోర్డులు అనుసరించాలని మన కంపెనీ సిఫార్సు చేస్తుంది.

b. డైరెక్టర్లు, సీనియర్ మేనేజర్లు, ఆఫీసర్లు, ఇతర ఉద్యోగులు సహ అన్ని లెవల్స్, గ్రేడ్స్‌లో పనిచేసే వ్యక్తులందరు (వారు పర్మనెంట్, ఫిక్స్‌డ్ టర్మ్ లేదా తాత్కాలిక), కన్సల్టెంట్లు, కాంట్రాక్టర్లు, ట్రెయినీలు, ఇంటర్న్‌లు, సెకండెడ్ స్టాఫ్, క్యాజువల్ వర్కర్లు, ఏజెన్సీ సిబ్బంది, ఏజెంట్లు, లేదా మా కంపెనీతో అనుబంధం కలిగిన ఏ వ్యక్తి అయినా, కాంప్లయన్స్ ఆఫీసర్ ఎప్పటికప్పుడు గుర్తించే కంపెనీ తరపున వ్యవహరిస్తున్న, (దిగువ నిర్వచించిన విధంగా) వారెవరైనా ( పైన పేర్కొన్న అందరినీ ఉమ్మడిగా **ఉద్యోగులు** అని పేర్కొనడం జరుగుతుంది) అందరికీ ఈ ఏబీఎసీ విధానం వర్తిస్తుంది.

## III. విధాన ప్రకటన

1. ఏ రూపంలోనూ లేదా ఏ పద్ధతిలో లంచం లేదా అవినీతిని మేము సహించము. లంచం, అవినీతి ఏ రూపం, ఏ పద్ధతిలో ఉన్నా వాటిని నిరోధించడానికి, నియంత్రించడానికి, గుర్తించడానికి, ఎదుర్కోవడానికి తగిన విధానాలు అమలు చేయడాని మన కంపెనీ కట్టుబడి ఉంది.

2. ఈ నిబద్ధతకు అనుగుణంగా భాగంగా ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా లంచాలు ఇవ్వడం, అందజేస్తామని వాగ్దానం చేయడం లేదా స్వీకరించడం, అవినీతికి పాల్పడటం నిషేధించడమైనది. ఈ నిబద్ధత మా వ్యాపారంలోని ప్రతీ అంశంలోనూ ప్రతిబింబిస్తుంది.

3. లంచం లేదా అవినీతిని గుర్తించేందుకు సాయపడేలా అన్ని లావాదేవీలు వివరణాత్మకంగా, కచ్చితంగా ఉండేలా ఖాతా పుస్తకాలు నిర్వహించడానికి మా కంపెనీ కట్టుబడి ఉంది.

4. ఏ ఉద్యోగి అయినా ఈ ఏబీఏసీ విధానాన్ని ఉల్లంఘిస్తే అది తీవ్రమైన అంశంగా పరిగణించడం జరుగుతుంది. అది క్రమశిక్షణా చర్యకు దారి తీస్తుంది. అంతే కాదు, వ్యాపార లావాదేవీల్లో లంచాన్ని నిరోధించడంలో విఫలమయ్యే ఉద్యోగి, డైరెక్టర్లపై కఠినమైన బాధ్యతలు, కొన్ని సందర్భాల్లో నేరబాధ్యతను కూడా విధించేలా చాలా దేశాల్లో చట్టాలు ఉన్నాయి.

5. ఈ ఏబీఏసీ విధానం కంపెనీ వ్యాపారం, కార్యకలాపాలకు సంబంధించి అన్ని దేశాలలో తప్పనిసరిగా పాటించాల్సిన కనీస ప్రమాణాలు కలిగి ఉంటుంది. ఈ ఏబీఏసీ విధానం ఏ దేశంలోనైనా వర్తించే లంచం, అవినీతి నిరోధక చట్టాల కంటే కఠినంగా ఉన్నప్పటికీ - వర్తించే స్థానిక చట్టాలు, అదనపు ప్రాదేశిక అప్లికేషన్‌తో కూడిన చట్టాలు సహా - ఈ కనీస ప్రమాణాలు కంపెనీకి వర్తిస్తాయి. అయితే, వర్తించే లంచం, అవినీతి నిరోధక చట్టాలు ఈ ఏబీఏసీ పాలసీ కంటే కఠినంగా ఉన్నప్పుడు, అటువంటి చట్టాలనే తప్పనిసరిగా పాటించాల్సి ఉంటుంది.

6. ఏబీఏసీ విధానంలోని మార్గదర్శకాలను వీటితో కలిపి చదవాల్సి ఉంటుంది.
   i. టాటా ప్రవర్తనా నియమావళి
   ii. విజిల్ బ్లోయర్స్ విధానం
   iii. బహుమతులు, ఆతిధ్య విధానం
   iv. ఏబీఏసీ విధానానికి అనుగుణంగా ప్రచురించే ఇతర మార్గదర్శకాలు
   v. కాలానుగుణంగా అమలు చేసే సంబంధిత ఇతర విధానాలు

## IV. నిర్వచనాలు

**a. లంచం**

లంచం అనేది చట్టవిరుద్ధమైన, అనైతికమైన లేదా విశ్వాసాన్ని ఉల్లంఘించే చర్యకు ప్రేరణగా నిలుస్తుంది. దీని పరిధిలోకి ప్రతిపాదన. వాగ్దానం, ఇవ్వడం, డిమాండ్ చేయడం లేదా అనవసర ప్రయోజనాన్ని అంగీకరించడం వంటివన్నీ ఉంటాయి. లంచాల్లో ఎక్కువ మటుకు డబ్బు చెల్లింపులు (లేదా చెల్లింపుల వాగ్దానాలు) లేదా విలువతో ముడిపడినవైనవి కూడా ఉండవచ్చు – సరికాని బహుమతులు, ఆతిథ్యం, వినోదం, అంతర్గత సమాచారం లేదా లైంగిక లేదా ఇతర సహాయాలు అందించడం; బంధువుకు ఉపాధి కల్పించడం; ప్రయాణ ఖర్చుల పూచీకత్తు; విధుల దుర్వినియోగం; లేదా ఇతర ముఖ్యమైన సహాయాలు. లంచం అనేది నేరుగా

ప్రయోజనాలు అందించడంతో పాటు పరోక్షంగా అందించే ప్రయోజనాలు కూడా కలిగి ఉంటుంది. లంచం అనేది పైన పేర్కొన్న వాటిలో ఏదైనా చేయడానికి చేసే ప్రయత్నంగా కూడా ఉంటుంది.

b. **అవినీతి**

అవినీతి అంటే అధికారాన్ని దుర్వినియోగం చేయడం, చట్టవిరుద్ధమైన, అనైతికమైన లేదా నైతిక ప్రమాణాలకు విరుద్ధమైన మార్గాల్లో చేసే తప్పులు కలిగి ఉంటుంది. ఇది సాధారణంగా ఆర్థిక ప్రయోజనాలు లేదా ఇతర వ్యక్తిగత ప్రయోజనాలతో ముడిపడి ఉంటుంది. ఉదాహరణకు, డబ్బు రూపంలో లంచాలు ఇవ్వడం లేదా హామీ, ప్రత్యేక హక్కు, విలువైన వస్తువులు, ఒక వ్యక్తి తన అధికారిక హోదాలో తీసుకునే నిర్ణయాలపై తప్పుడు ప్రభావం చూపేలా ఒత్తిడి చూపే ప్రయోజనం అయి ఉంటుంది.

c. **బహుమతి, ఆతిథ్యం, వినోదం**

బహుమతి అనేది విలువైనది అయి ఉండి నగదు లేదా నగదేతర ప్రయోజనం కలిగి ఉంటుంది. ఇందులో నగదు, విలువైన లోహాలు, రాళ్లు, ఆభరణాలు, కళాత్మక వస్తువు వాటికి సమానమైన రూపాల వంటి కంటికి కనిపించే ఆస్తులు, సాధారణ ప్రజలకు అందుబాటులో ఉండని డిస్కౌంట్లు, సేవలు, రుణాలు, ఉపకారాలు, ప్రత్యేక హక్కులు, ప్రయోజనాలు, లాభాలు వంటి కంటికి కనిపించని వస్తువులూ ఉంటాయి.

ఆతిథ్యంలో సాధారణంగా ఫలహారాలు, భోజనం, ప్రయాణం, వసతి వంటివి ఉంటాయి. వినోదంలో సాధారణంగా సెలవులు, పర్యటనలు, వినోద సౌకర్యాలు, నాటకాలు/కచేరీలు/క్రీడా కార్యక్రమాలకు టిక్కెట్ లేదా పాస్ ఉంటాయి. సహేతుకమైన విలువ, పరిధిని మీరితే ఆతిథ్యం మరియు వినోదం కూడా బహుమతిగా పరిగణించబడతాయి.

d. **ప్రభుత్వ అధికారి/విదేశీ ప్రభుత్వ అధికారి**

ప్రభుత్వ అధికారి అంటే వీరంతా వస్తారు:

i. ప్రభుత్వంలో శాసన, కార్యనిర్వాహక లేదా పరిపాలనా కార్యాలయం, లేదా ప్రభుత్వంలో శాసన, కార్యనిర్వాహక లేదా పరిపాలనా కార్యాలయానికి లేదా దాని తరపున అధికారిక హోదాలో వ్యవహరిస్తూ, నియమించబడినా లేదా ఎన్నుకోబడినా, శాశ్వతమైనా లేదా తాత్కాలికమైనా, వేతనాలు తీసుకుంటున్నా లేదా తీసుకోని వ్యక్తి ఎవరైనా;

ii. ప్రభుత్వంలో లేదా కేంద్ర, ప్రాదేశిక, రాష్ట్ర చట్టాల కింద ఏర్పాటైన కార్పొరేషన్ లేదా ప్రభుత్వం లేదా ప్రభుత్వ సంస్థ యాజమాన్యం లేదా నియంత్రణలో లేదా దాని ద్వారా సహాయం పొందుతున్న లేదా సంస్థ లేదా ప్రాధికార విభాగం లేదా ప్రభుత్వ బాధ్యతలు నిర్వర్తించేందుకు ప్రభుత్వం నుంచి ఫీజు లేదా కమిషన్ తీసుకునే వ్యక్తి ఎవరైనా;

iii. ఎవరైనా న్యాయమూర్తి సహా న్యాయపరమైన విధులు నిర్వర్తించేందుకు స్వయంగా లేదా వ్యక్తులతో కూడిన సంస్థలో సభ్యులుగా అధికారం కలిపిన ఎవరైనా;

iv. లిక్విడేటర్, రిసీవర్ లేదా కమిషనర్ సహా, న్యాయ నిర్వహణకు సంబంధించి ఏదైనా విధిని నిర్వర్తించడానికి న్యాయస్థానం ద్వారా అధికారం పొందిన ఏ వ్యక్తి అయినా;

v. ఆయా దేశాల్లోని వర్తించే దేశీయ చట్టాల ప్రకారం ఒక ప్రభుత్వ ఏజెన్సీలేదా ప్రభుత్వ సంస్థలో ప్రభుత్వ విధులు నిర్వర్తించే లేదా ప్రజాసేవలో నిమగ్నమైన వారు లేదా పబ్లిక్ డ్యూటీని నిర్వర్తించే ఎవరైనా;

vi. ఐక్యరాజ్యసమితి వంటి అంతర్జాతీయ లేదా బహుపాక్షిక సంస్థలకు ఎన్నికైనా లేదా నియమితులైన అధికారులు లేదా ఉద్యోగులు; మరియు;

vii. వర్తించే చట్టాలు, నిబంధనల ప్రకారం ప్రభుత్వ అధికారిగా పరిగణించబడే ఏ వ్యక్తి అయినా.

**విదేశీ ప్రభుత్వ అధికారి** అనే పరిధిలోకి భారత న్యాయపరిధిలోకి రాని పైన పేర్కొన్న వారు అందరూ వస్తారు. వర్తించే స్థానిక నిబంధనలకు అనుగుణంగా విదేశీ ప్రభుత్వ అధికారి అనే నిర్వచనం లోబడి ఉంటుంది.

**e. సౌకర్యాల చెల్లింపు లేదా ముడుపులు**

"సౌకర్యాల చెల్లింపులు" అనేవి సాధారణ లేదా అవసరమైన చర్యలు తీసుకునేందుకు/తీసుకోకుండా ఉండటానికి ప్రభుత్వాధికారులకు జరిపే అనధికారిక చెల్లింపులు. వాటిని కొన్నిసార్లు 'స్పీడ్' మనీ లేదా 'గ్రీస్' చెల్లింపులు లేదా 'గుడ్-విల్ మనీ' అని కూడా అంటారు. సౌకర్యాల చెల్లింపులు జరిపే చెల్లింపుదారు సాధారణంగా ఆ సంబంధిత చర్యకు చట్టపరమైన లేదా ఇతర అర్హతను కలిగి ఉంటారు. "ముడుపు లు" అనేవి సాధారణంగా వ్యాపార అనుకూలత లేదా ప్రయోజనం కోసం చేసే చెల్లింపులు.

**f. థర్డ్ పార్టీ**

"థర్డ్ పార్టీ" అంటే కంపెనీతో పరిచయం కలిగిన వారు లేదా కంపెనీతో లావాదేవీలు నిర్వహించే వారు, ఇందులోకి వాస్తవ, భవిష్యత్ క్లైంట్లు, విక్రేతలు, కన్సల్టెంట్‌లు, రిటైనర్లు, ఏజెంట్లు, సలహాదారులు, పంపిణీదారులు, వ్యాపార సహచరులు, భాగస్వాములు (విద్యాసంస్థలు సహా), కాంట్రాక్టర్లు, సరఫరాదారులు లేదా కంపెనీ తరఫున పని చేసే సేవా ప్రదాతలు సహా వ్యక్తులు లేదా సంస్థలు వస్తాయి.

**g. సంబంధిత నిబంధనలు**

వ్యాపారం నిర్వహించే భారతదేశం సహా వివిధ న్యాయపరిధుల్లో లంచాలు, అవినీతిని నిరోధించేందుకు సంబంధిత అన్ని చట్టాలను - భారత (అవినీతి నిరోధక (సవరణ) చట్టం 2018, ది యునైటెడ్ కింగ్‌డమ్ (యూకే బ్రైబరీ చట్టం, 2010), యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా (ఫారిన్ కరప్ట్ ప్రాక్టీసెస్ చట్టం, 1977) కంపెనీ గౌరవిస్తుంది. ఒక చర్య లేదా లోపాన్ని నేరం కింద పరిగణించేందుకు పేర్వేరు చట్టాలు ప్రమాణాలను పరిగణనలోకి తీసుంటారు. అనుబంధం Aలో సంబంధిత నిబంధనలకు సంబంధించిన జాబితా, ముఖ్యాంశాలు పొందపరచబడ్డాయి.

## V. సాధారణ సూత్రాలు

**a. రిస్క్ అసెస్‌మెంట్**

i. రకరకాల కారకాల వల్ల లంచం, అవినీతి ముప్పులు మారుతూ ఉండవచ్చు. కాబట్టి అవసరమైన రక్షణలు కల్పించేందుకు రిస్క్-ఆధారిత విధానం రూపొందించుకోవాలి.

ii. లంచం, అవినీతికి సంబంధించి కంపెనీ రిస్క్ ప్రొఫైల్ గుర్తించడానికి రిస్క్ అసెస్‌మెంట్ నిర్వహించాలి. ఇందులో ఇతర కారకాల సమీక్ష (పరిశ్రమ, భౌగోళిక ప్రాంతం, నియంత్రణ వ్యవస్థలు మొదలైనవి), అంతర్గత కారకాలు (విధానాలు, ప్రక్రియలు, శిక్షణా కార్యక్రమం, డేటా విశ్లేషణ మొదలైనవి) ఉండాలి.

iii. గుర్తించిన రిస్క్ ప్రొఫైల్ ఆధారంగా వాటి ఉపశమనానికి అవసరమైన చర్యలు తీసుకోవాలి. రిస్స్ అసెస్‌మెంట్ ప్రక్రియను ప్రతీ మూడు సంవత్సరాలకోసారి లేదా రిస్క్‌ను ప్రభావితం చేసే కారకాలు ఉంటే ఉదాహరణకు వ్యాపార స్వభావం, కొత్త నిబంధనలు మొదలైనవాటిల్లో పెద్ద మార్పు సంభవించినట్లయితే దానికి ముందే వాటిని చేపట్టాలి.

**b. బహుమతులు, వినోదం, ఆతిథ్యం**

i. బహుమతులు, వినోదం, ఆతిథ్యం అనేవి సదుద్దేశంతో చేసి సహేతుకంగా ఉండి అవి టీసీఓసీ, కంపెనీ బహుమతులు & ఆతిధ్య విధానం, వాటిపై ఎప్పటికప్పుడు జారీ చేసే మార్గదర్శకాలకు లోబడి ఉంటే అవి ఆమోదయోగ్యం కావచ్చు.

ii. కంపెనీ వ్యాపారం లేదా ఉద్యోగం చేస్తున్న సమయంలో ఎవరి నుంచి ఎటువంటి వ్యక్తిగత ప్రయోజనాన్ని ఏ ఉద్యోగి అంగీకరించకూడదు, అభ్యర్థించకూడదు, అలాంటి వ్యాపారం లేదా ఉపాధికి సంబంధించి వారి ఆబ్జెక్టివ్ అంచనాలో రాజీ పడవచ్చు లేదా రాజీ పడినట్టు కనిపించవచ్చు.

iii.కంపెనీ లేదా దాని వ్యాపార అనుబంధ సంస్థలకు కాంట్రాక్ట్ సంబంధం కలిగి ఉండటం లేదా ఏదైనా ఒప్పందం కుదుర్చుకునే ఉద్దేశం ఉన్న ప్రస్తుత లేదా కాబోయే కస్టమర్లు, వారి ఉద్యోగులు లేదా ఏజెంట్లు లేదా ఏ వ్యక్తికైనా ( ప్రభుత్వ అధికారులు సహ వారికే పరిమితం కాకుండా) సాధారణ వ్యాపార నిర్వహణను మీరుతూ బహుమతులు లేదా సహాయాలు అందించడం వంటివి ఉద్యోగులకు నిషేధం.

**c. సౌకర్యాల చెల్లింపు లేదా ముడుపులు**

i. కంపెనీ వ్యాపారం లేదా ఉద్యోగ సమయంలో ఎటువంటి సౌకర్య చెల్లింపులు లేదా ముడుపులు, అసంబద్ధమైన చెల్లింపులు నిషేధం.

**d. కస్టమర్లతో ఇంటరాక్షన్**

i. కస్టమర్లతో సంబంధాల్లో భాగంగా కస్టమర్లకు సహేతుకమైన వినోదం అందించే బాధ్యతలు కలిగి ఉద్యోగులు అట్టి వాటిని కంపెనీ బహుమతులు, ఆతిథ్య విధానానికి అనుగుణంగా చేపట్టాలి. బహుమతులు, ఆతిథ్య విధానానికి అనుగుణంగా వాటి రికార్డులు మెయింటెయిన్ చేయాలి.

ii. సాధారణ వ్యాపార నిర్వహణలో భాగంగా ప్రభుత్వ, ప్రైవేట్ రంగంలోకి కస్టమర్లకు డిస్కౌంట్లు, రిబేట్లు అందించడం జరుగుతుంది. వ్యాపార నిర్వహణలో ఇది సాధారణ విధానమే అయినా వీటిలో ఉండే విస్తృత శ్రేణి ఏర్పాట్ల కారణంగా కొంత మేరకు రిస్క్ ఇమిడి ఉంటుంది. అలాంటి వాటి కారణంగా ఖాతాదారుల వ్యక్తిగత ప్రతినిధులకు (ఉదాహణకు ఉచిత కానుకలు అందించే విషయాన్ని కొంత మేరకే వెల్లడించడం) తప్పుడు ప్రేరణ కలగవచ్చు. కాబట్టి అలాంటి ఏర్పాట్లు చేపట్టే సమయంలో అదనపు శ్రద్ధ చూపాల్సి ఉంటుంది.

**e. థర్డ్ పార్టీ ఏజెంట్లు, కన్సల్టెంట్లు, ఇతర మధ్యవర్తుల ఉపయోగం**

i. మన కంపెనీ తరపున థర్డ్ పార్టీ జరిపే లంచాల చెల్లింపులకు మనం బాధ్యత వహించాల్సి ఉంటుంది. అట్టి చెల్లింపులను మన కంపెనీ ధ్రువీకరించనప్పటికీ వాటి కారణంగా తీవ్రమైన కొన్ని సందర్భాల్లో చక్కదిద్దలేని స్థాయిలో నష్టం సంభవిస్తుంది. కాబట్టి, థర్డ్ పార్టీల ఎంపికలో జాగ్రత్తగా ఉండటం చాలా కీలకం.

ii. థర్డ్ పార్టీతో నిర్వహించే అన్ని లావాదేవీలు నిజాయితీ, అత్యున్నత ప్రమాణాలతో సంబంధిత, వర్తించే చట్టాలు, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలి. ఉద్యోగులందరూ తప్పనిసరిగా మా కంపెనీ ప్రక్రియలను అనుసరించాలి. అలాగే అంతర్గత నియంత్రణల వ్యవస్థకు కట్టుబడి ఉండాలి. థర్డ్ పార్టీ ఎంపిక అన్నది బహుమతి, ఆతిథ్యం, చెల్లింపు లేదా ఏదైనా ఉపకారం లేదా కరుణపై ఆధారపడి ఉండకూడదు.

iii. థర్డ్ పార్టీతో పనుల సమయంలో ఈ విషయాలు గుర్తుంచుకోవాలి.:

- తగిన రీతిలో నిశిత పరిశీలన నిర్వహించి దాన్ని అక్షరబద్ధం చేయాలి.
- కాంట్రాక్టుల్లో అవినీతి వ్యతిరేక, లంచం వ్యతిరేక నిబంధనలు సహా టీసీఓసీ, సంబంధిత ఇతర విధానాలు, ఆడిట్ హక్కుతో పాటు భాగస్వామి/పక్షం అవినీతి వ్యతిరేక, లంచం వ్యతిరేక నిబంధనలకు కట్టుబడి ఉండన్నట్టు అయితే ఆ కాంట్రాక్టు టెర్మినేట్ చేసేందుకు తగిన క్లాజ్ చేర్చాలి.
- ఈ ప్రమాణాలు పాటిస్తామని థర్డ్ పార్టీ నుంచి అధికారిక లిఖితపూర్వక హామీ తీసుకోవాలి.

iv. థర్డ్ పార్టీతో ఒప్పందం కుదుర్చుకోవడం వల్ల కంపెనీకి ఎదురయ్యే ప్రమాదస్థాయిపై ఆధారపడి నిశిత పరిశీలన చేపట్టాల్సి ఉంటుంది. ఉదాహరణకు, విలువ ప్రకారం టాప్ 10 సర్వీసు కాంట్రాక్టులు (ఎస్‌సీఎం నిర్వచనం ప్రకారం క్యాట్-4 సబ్-కాంట్రాక్ట్) టాటా గ్రూపేతర సంస్థలకు ఇచ్చినట్టు అయితే అట్టి వాటిని లంచం, అవినీతిర ప్రకారం అధిక రిస్క్‌గా వర్గీకరించాలి. కాలానుగుణంగా ఈ వర్గీకరణ చేపట్టాలి.

- అధిక రిస్క్ ఉన్న థర్డ్ పార్టీలకు సంబంధించి ప్రమోటర్లు/కీలక నిర్వాహక ఉద్యోగి, ఆ సంస్థకు ప్రమేయమున్న విషయాలపై సమగ్ర వివరణాత్మక నిశిత పరిశీలన చేపట్టాలి. ఇందులో వివిధ కాంప్లయన్స్ డేటాబేస్‌లు, మీడియా రికార్డులు, సైట్ విజిట్స్, మార్కెట్ పరిశోధన, ఆర్థిక విశ్లేషణలు మొదలైనవి ఈ దర్యాప్తులో ఉండాలి. చేరుతున్న సమయంలోనూ అలాగే నిర్దేశిత గడువుల్లో (కనీసం మూడు సంవత్సరాలకోసారి) తగిన నిశిత పరిశీలన చేపట్టాలి.
- తక్కువ రిస్క్ విక్రేతల కోసం నిశిత పరిశీలన ప్రక్రియను వివిధ కాంప్లయన్స్ డేటాబేస్‌లు, మీడియా రికార్డులు మొదలైనవాటికే పరిశీలనను పరిమితం చేయవచ్చు. నిశిత పరిశీలన ప్రక్రియ కనీసం ఐదు సంవత్సరాలకు ఒకసారి నిర్వహించాలి.

**f. ప్రభుత్వంతో ప్రతిస్పందన**

ప్రభుత్వంతో లావాదేవీలు అంటే అత్యధిక నియంత్రణ ఉంటుంది. అలాగే సాధారణంగా వాణిజ్య మార్కెట్‌లో ఉన్న వాటి కంటే కఠినమైన నియమాలు అనుసరించాల్సి ఉంటుంది. మీరు ప్రభుత్వ అధికారులతో లేదా ప్రభుత్వ యాజమాన్యంలోని (లేదా పాక్షిక యాజమాన్యంలోని) కంపెనీతో కలిసి పని చేసేటప్పుడు అత్యున్నత ప్రమాణాలకు కట్టుబడి, అక్రమాలకు తావివ్వకుండా వ్యవహరించాల్సి ఉంటుంది. అలాగే వర్తించే చట్టాలు, నిబంధనలు తెలుసుకోవడం మీ ప్రత్యేక విధి అవుతుంది. మన కంపెనీ ప్రభుత్వం, ప్రభుత్వ అధికారులు, ప్రభుత్వ సంస్థలతో అనేక రూపాల్లో సంప్రదింపులు జరపవచ్చు. అవి ఏంటంటే: చట్టబద్ధమైన లేదా నియంత్రణా ఆమోదాలు కోరేందుకు, సరఫరాదారుగా, కస్టమర్‌గా మొదలైనవి. ప్రభుత్వం లేదా ప్రభుత్వాధికారులు, ప్రభుత్వ సంస్థలు ముందు మన కంపెనీకి ప్రాతినిధ్యం వహించేటప్పుడు మన ఉద్యోగులు ఎల్లప్పుడూ నిజాయితీగా, కచ్చితత్వంతో, సహకరిస్తూ, మర్యాదపూర్వకంగా ఉండాలి.

**g. రాజకీయ, సామాజిక లేదా ధార్మిక విరాళాలు, స్పాన్సర్‌షిప్స్**

టీసీఓసీ 2015లోని సెక్షన్ I, క్లాజ్ 1 ప్రకారం: మేము కార్యకలాపాలు నిర్వహించే దేశాల్లోని రాజ్యాంగం, పాలన పద్ధతులకు లోబడి నడుచుకుంటాం. ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేయడం, లేదా ప్రభుత్వ వ్యవస్థను మార్చడం లేదా తక్కువ చేయడం వంటి పనులకు పాల్పడబోం. ఎన్నికల్లో మేము ఒక నిర్దిష్ట రాజకీయ పార్టీ లేదా అభ్యర్థికి మద్దతు తెలుపం. పరస్పర సహకారం/ఏదేని రాజకీయ సంస్థ లేదా వ్యక్తికి అనుకూలంగా ఉండేలా మా ప్రవర్తన ఉండదు అలాగే ఏదేని నిర్దిష్టమైన రాజకీయ పార్టీ, అభ్యర్థి లేదా ప్రచారానికి మా కంపెనీకి చెందిన నిధులు లేదా ఆస్తులు లేదా ఏవేని వనరులను విరాళంగా అందించము, ఇవ్వము.

i. ఎన్నికల ప్రక్రియను శుద్ధి చేసేందుకు భారతదేశంలో ప్రజాస్వామ్య శక్తులకు బలోపేతం చేసేందుకు ఏదైనా ఆర్థిక విరాళం అందించాలని మా బోర్డు ఆఫ్ డైరెక్టర్లు పరిశీలించినట్టు అయితే అట్టి దానిని భారతదేశంలో ప్రగతిశీల ఎన్నికల ట్రస్టు ద్వారా, భారతదేశం వెలుపల అయితే అలాంటి ఇతర పారదర్శక, ధ్రువీకరణ పొందిన వివక్ష రహిత, విచక్షణాధికార సంస్థ ద్వారానే అది అందించడం జరుగుతుంది.

ii. వర్తించే చట్టాలకు అనుగుణంగా టీసీఓసీ ప్రకారం బోర్డు ఆమోదం తెలిపిన రాజకీయ విరాళాలు మినహా కంపెనీకి చెందిన వనరులు, ఆస్తులు, నిధుల నుంచి రాజకీయ విరాళాలు అందించేందుకు ఉద్యోగులకు అనుమతి లేదు.

iii. అత్యవసర పరిస్థితులు, విపత్తు సహాయం సహా మానవతా దృక్పథం, ఇతర విషయాల కోసం మన కంపెనీ స్వచ్ఛంద విరాళాలు అందించవచ్చు. మన కంపెనీ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ పాలసీకి ("సీఎస్ఆర్ పాలసీ" ) అనుగుణంగా ఇటువంటి విరాళాలు అందించాలి. ఏదేమైనప్పటికీ, విరాళాలు ఇచ్చేటపుడు మనం సహేతుకమైన జాగ్రత్తలు తీసుకోవడం చాలా ముఖ్యం. అంటే విరాళాలు ఎటువంటి డిమాండ్ లేదా ఆపేక్ష లేకుండా ఉండాలి. మనం ఇచ్చే విరాళాలు ఏ రూపంలో లేదా పద్ధతిలో ప్రేరేపణలుగా పరిగణించబడరాదు. కాబట్టి, కమ్యూనిటీ ప్రాజెక్టులు లేదా స్వచ్ఛంద సంస్థలకు కంపెనీ ద్వారా అందించే విరాళాలు, చిత్తశుద్ధితో మన టీఓసీసీ, ఈ ఏబీఏసీ విధానం, ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేసే వర్తించే అన్ని ఇతర సంబంధిత విధానాలు, ప్రక్రియలకు అనుగుణంగా ఉండాలి.

iv. అలాంటి విరాళాలు చేసేముందు ఉద్యోగి వీటిని చూడాలి:

- అట్టి దాతృత్వ విరాళాలు ఒక వ్యాపార డీల్ ఖరారు చేసేందుకో లేదా వాటిపై ఆధారపడే ఉండరాదు.
- మన కంపెనీ CSR పాలసీకి అనుగుణంగా ప్రకృతి వైపరీత్యాల బాధితులకు విరాళాలు లేదా గ్రాంట్లు నేరుగా అందించబడే చోట తప్ప తప్ప మా విరాళాలు స్వచ్ఛంద సంస్థకు అందించాలి తప్ప నిర్దిష్ట వ్యక్తికి కాదు.
- విరాళాలను తుదిగా ఎక్కడ ఉపయోగిస్తారో మరియు/లేదా నియంత్రిస్తారో తెలిసిన సంస్థలకు మాత్రమే విరాళాలు అందించాలి.
- దేశంలోని వర్తించే చట్టాలకు అనుగుణంగా నమోదైన స్వచ్ఛంద సంస్థలకు మాత్రమే విరాళాలు అందించాలి.
- అందించే విరాళాలు అక్రమ కార్యకలాపాలకు నిధులుగా, మనీ లాండరింగ్ చట్టాల ఉల్లంఘన, తీవ్రవ్యతిరేక చట్టాలు, వర్తించే చట్టాలకు వ్యతిరేకంగా ఉండకుండా చూసేందుకు విరాళాలు ఇస్తున్న స్వచ్ఛంద సంస్థలపై సాధ్యమైనంత మేరకు నేపథ్య పరిశీలన చేయాలి.
- స్థానిక చట్టాలు, విధానాల ప్రకారం చట్టపరమైన, నైతిక విలువలకు అనుగుణంగానే దాతృత్వ విరాళాలు ఉండాలి.

v. మన కంపెనీ చేపట్టే వివిధ రకాల సామాజిక/వ్యాపార కార్యక్రమాలకు స్పాన్సర్‌షిప్‌లు దగ్గరి సంబంధం కలిగి ఉండాలి. విద్యా స్కాలర్‌షిప్‌ల నుంచి స్థానిక క్రీడా బృందాలను స్పాన్సర్ చేయడం వరకు ఉండాలి. ఏదైనా స్పాన్సర్‌షిప్ అన్నది నిజమైన వ్యాపారం లేదా దాతృత్వ లక్ష్యాల కోసం ఉద్దేశించి ఉండాలి తప్ప అందులో ఎటువంటి క్విడ్ ప్రో కోకు తావు ఉండరాదు. అటువంటి స్పాన్సర్‌షిప్ ఏదైనా మా కంపెనీ సీఎస్ఆర్ లేదా ఏదైనా ఇతర వర్తించే విధానాలకు అనుగుణంగా పారదర్శకంగా, సక్రమంగా ఆమోదించబడి, సరిగ్గా డాక్యుమెంట్ చేయబడి, సరిగ్గా నివేదించబడి ఉండాలి.

**h. విలీనాలు, స్వాధీనాలు, జాయింట్ వెంచర్లు, భాగస్వామ్యాలు**

i. మన కంపెనీ పెట్టుబడి పెట్టే ఏ వ్యాపారానికి సంబంధించి అయినా లంచం వ్యతిరేక, అవినీతి నిరోధక విధానాలకు అనుగుణంగా ఉంది, కీర్తి, నిజాయితీ ఎలా ఉన్నాయి అనే అంశాలపై సహేతుకమైన నిశిత పరిశీలన చేపడుతుంది.

ii. మా కంపెనీ సంభావ్య లక్ష్యాన్ని స్వాధీనం చేసుకునేటప్పుడు లేదా నియంత్రణ లేదా భాగస్వామ్యం లేదా సారూప్య వ్యాపార ఏర్పాటుతో జాయింట్ వెంచర్‌లోకి ప్రవేశించినప్పుడు అటువంటి వ్యాపార సంస్థలకు టాటా కోడ్ ఆఫ్ కండక్ట్ వర్తింపజేయడం జరుగుతుంది. ఆ వ్యాపార యూనిట్ల ఉద్యోగులకు శిక్షణ ఇస్తుంది. కంపెనీ ప్రమాణఆలకు ప్రకారం థర్డ్ పార్టీలను పునర్ మదింపు చేస్తుంది. అవసరమైన చోట్ల అట్టి వ్యాపార యూనిట్లలో ఆడిట్ నిర్వహిస్తుంది.

**i. బుక్స్, రికార్డులు, అంతర్గత నియంత్రణా అవసరాలు**

i. మన కంపెనీ విజయవంతంగా కార్యకలాపాలు నిర్వహించేందుకు, చట్టపరమైన, నియంత్రణ బాధ్యతలు సమర్ధవంతంగా చేపట్టేందుకు సరైన రీతిలో సంపూర్ణంగా రికార్డులు నిర్వహించడం చాలా ముఖ్యం. కంపెనీకి సంబంధించి అంతర్గత లేదా వెలుపలి పత్రాల్లో నివేదించే లేదా రికార్డు చేసే ప్రతీ విషయాన్ని ప్రతీ ఉద్యోగి కచ్చితంగా, సంపూర్ణంగా, నిజాయితీతో చేయాలి. అకౌంటింగ్ రికార్డులు, టైమ్‌కార్డ్‌లు, వ్యయ నివేదికలు, ఇన్వాయిస్‌లు, పేరోల్ రికార్డులు, భద్రతా రికార్డులు, వ్యాపార రికార్డులు, పనితీరు మూల్యాంకనాలు, ఒప్పందాలు మొదలైనవి సహ ఇది వాటికే పరిమితం కాదు.

ii. అన్ని వ్యాపార యూనిట్లు, సంస్థలు తప్పనిసరిగా అంతర్గత నియంత్రణతో పాటు అన్ని లావాదేవీలు పర్యవేక్షించేందుకు ఒక సమర్ధవంతమైన వ్యవస్థను నిర్వహించాలి. మన విధానాల్లో కొన్ని పర్యవేక్షణ నియంత్రణలు ముఖ్యంగా ప్రయాణాలు, వినోద ఖర్చుల ఆమోదానికి సంబంధించి గుర్తించడం జరిగింది.

iii. చట్టపరంగా, పన్ను పరంగా, నియంత్రణా అవసరాలకు అవసరమైన రీతిలో మన రికార్డుల నిర్వహణ, వాటి పరిరక్షణ ఉండాలి. ఇకపై అవసరం లేని లేదా చట్టబద్ధమైన పరిరక్షించాల్సిన అవసరం లేని రికార్డులను సురక్షితంగా నిర్మూలించాలి.

## VI. బాధ్యతలు

**a. ఆడిట్ కమిటీ**

i. ఈ ఏబీఏసీ విధానం అమలు, కంప్లయన్స్ పర్యవేక్షణ అదికారం కంపెనీ ఆడిట్ కమిటీకి (బోర్డు) ఉంది. ఏబీఏసీ విధాన ఉల్లంఘునకు సంబంధించిన తీవ్రమైన కేసులను వెంటనే ఆడిట్ కమిటీకి నివేదించాలి.

ii. ఏబీఏసీ విధానం అమలు, ప్రభావాన్ని ఆడిట్ కమిటీ పర్యవేక్షించడంతో పాటు దాని అనుకూలత, సముచితత్వం, ప్రభావాన్ని సమీక్షిస్తుంది.

**b. చీఫ్ ఎథిక్స్ కౌన్సిలర్**

i. ఏబీఏసీ విధానంలోని నిబంధనలు తగిన రీతిలో అమలయ్యేలా చూసేందుకు తగిన సీనియారిటీ, సమర్ధత, స్వేచ్ఛ కలిగిన ఒక ఉద్యోగిని కంపెనీ ఎప్పటికప్పుడు చీఫ్ ఎథిక్స్ కౌన్సిలర్‌గా నియమించి ఆ విషయాన్ని ఉద్యోగులకు తెలియజేస్తుంది.

ii. ఏబీఏసీ విధానానికి సంబంధించిన యధావిధి, సంబంధిత శిక్షణ, అవగాహన సెషన్లు ఉద్యోగులకు అందుబాటులో ఉండేలా చీఫ్ ఎథిక్స్ కౌన్సెలర్ చూసుకోవాలి.

iii. ఈ ఏబీఏసీ విధానానికి సంబంధించిన అన్ని నివేదికలు, ఫిర్యాదులు, సందేహాలు లేదా ఆందోళనలు చీఫ్ ఎథిక్స్ కౌన్సెలర్‌కు తెలియజేయాలి. ఏదైనా ఉద్యోగి ద్వారా లంచం లేదా అవినీతికి సంబంధించి వచ్చిన ఏదైనా ప్రశ్న, ఆందోళనలు లేదా ఫిర్యాదులను తక్షణమే చీఫ్ ఎథిక్స్ కౌన్సెలర్‌కు నివేదించాలి.

iv. ఈ ఏబీఏసీ విధానంలో ఏదైనా అనుమానిత ఉల్లంఘునకు సంబంధించి తలెత్తే ప్రశ్న లేదా ఆందోళనను చీఫ్ ఎథిక్స్ కౌన్సెలర్ సమీక్షిస్తారు/పరిశోధిస్తారు. ఈ ఏబీఏసీ విధానానికి అనుగుణంగా ఏదైనా చర్య చేపట్టాల్సి వస్తే దాన్ని చీఫ్ ఎథిక్స్ కౌన్సెలర్ తీసుకుంటారు.

c. **ఉద్యోగులు**

i. ఉద్యోగులందరూ ఏబీఏసీ విధానం, బహుమతులు, ఆతిథ్య నియంత్రణ సహా ఇతర విధానాలు, ప్రక్రియల గురించి నిర్వహించే శిక్షణా తరగతుల్లో పాల్గొనడం లేదా కంపెనీ ఎప్పటికప్పుడు జారీ చేసే మార్గదర్శకాల తెలుసుకొని ఉండాలి.

ii. ఉద్యోగులు తప్పనిసరిగా ఈ ఏబీఏసీ విధానానికి కట్టుబడి ఉండాలి. అలాగే ఏబీఏసీ రిస్కులు తగ్గించడానికి మన కంపెనీ విధానాలు, చర్యలు సమర్థిస్తూ వాటిని పటిష్టంగా నిలిపేలా చూసుకోవాలి. ఏదైనా చర్య ఏబీఏసీ విధానాన్ని ఉల్లంఘించిందా అనే సందేహం కలిగితే ఒక అడుగు వెనక్కి వేసి ఆ చర్యకు సంబంధించి వీటిని మిమ్మల్ని మీరే ప్రశ్నించుకోండి:

iii. · ఉద్దేశం ఏమిటి – అనుచిత ప్రయోజనాన్ని తీసుకుంటున్నట్లు లేదా ఇవ్వడంగా ఈ చర్య పరిగణించబడుతుందా?

iv. · ఈ వివరాలు ప్రధాన వార్తాపత్రిక మొదటి పేజీలో లేదా లేదా సోషల్ మీడియాలో కనిపిస్తే అది ఎలా ఉంటుంది?

v. ఈ ఏబీఏసీ విధానంపై లేదా ఈ ఏబీఏసీ విధానం కింద సంభావ్య ఉల్లంఘునగా భావించే ఏదైనా చర్య గురించి సందేహం తలెత్తినప్పుడు సదరు టాటా [కంపెనీ పేరు] ఉద్యోగి వెంటనే కంప్లయన్స్ ఆఫీసర్ లేదా ఎథిక్స్ కౌన్సెలర్‌ని సంప్రదించాలి.

vi. ఆతిథ్యం, బహుమతులు, ధార్మిక విరాళాలు లేదా థర్డ్ పార్టీకి జరిపిన చెల్లింపులకు సంబంధించిన అన్ని వ్యయ క్లెయిమ్‌లను ఉద్యోగులు వర్తించే విధానాలకు అనుగుణంగా సమర్పించాలని, అటువంటి వ్యయ క్లెయిమ్‌లన్నింటిని ప్రత్యేకంగా నమోదు చేయడం లేదా అలాంటి ఖర్చుకు కారణాన్ని పేర్కొనడం వంటివి ఉండేలా. నిర్ధారించుకోవాలి.

vii. మేనేజర్ స్థానాల్లో ఉన్న ఉద్యోగులు తమ బృంద సభ్యులు ఈ ఏబీఏసీ విధానం, ఇతర సంబంధిత విధానాల గురించి పూర్తిగా తెలుసుకొని ఉండేలా చూసుకోవాలి. ఏబీఏసీ విధానంలోని మార్గదర్శకాలను అనుసరించి వాటికి తమ బృంద సభ్యులు, వారితో కలిసి పనిచేస్తున్న థర్డ్ పార్టీలు కట్టుబడి ఉండేలా చూసుకోవాలి.

viii. ఏదైనా సమ్మతి లేదా ఏదైనా రెడ్ ఫ్లాగ్ సూచికలను నివేదించడం ప్రతి ఉద్యోగి విధి. (అనుబంధం B చూడండి) అలా తెలియజేయడం వలన ఉత్పన్నమయ్యే నష్టాలు, ఇతర పరిణామాలు తగ్గించడానికి తక్షణమే అవసరమైన చర్య తీసుకునేందుకు కంపెనీకి వీలు కలుగుతుంది.

ix. ఏబీఏసీ విధాన ఉల్లంఘించినందుకు కంపెనీ నిర్వహించే లేదా నిర్వహించాల్సిన ఏదైనా విచారణ లేదా దర్యాప్తునకు ఉద్యోగులు పూర్తి సహకారాన్ని అందించాలి.

## VII. కమ్యూనికేషన్, శిక్షణ

a. ఏబీఏసీ విధానం, ఉద్యోగుల బాధ్యతలు, కంపెనీ విధానాలు, చర్యలకు సంబంధించి క్రమం తప్పకుండా శిక్షణ, అవగాహన సెషన్‌లు అందుబాటులో ఉంటాయి. కంపెనీ విజిల్ బ్లోయింగ్ ప్రక్రియలు కంపెనీ అంతటా క్రమపద్ధతిలో తెలియజేయబడతాయి.

b. ఏబీఏసీ విధానం ప్రకారం థర్డ్ పార్టీలకు కేటాయించిన పనుల కారణంగా గణనీయమైన రిస్క్ తలెత్తే వచ్చని భావిస్తే వారికి కూడా మన కంపెనీ శిక్షణా తరగతులు విస్తరించవచ్చు.

## VIII. లంచం లేదా సదుపాయాల చెల్లింపు తప్పనిసరైనప్పుడు

a. లంచం, సదుపాయాల చెల్లింపుల నిషేధం విషయంలో తన విధానానికి కంపెనీ కట్టుబడి ఉన్నా కొన్ని అనుకోని సందర్భాల్లో అధికారం కలిగిన వ్యక్తి లంచం లేదా సదుపాయ చెల్లింపులు డిమాండ్ చేసినప్పుడు ఉద్యోగి లేదా థర్డ్ పార్టీ ఆరోగ్యం, భద్రతకు ముప్పు వాటిల్లుతుందనే విషయాన్ని కంపెనీ గుర్తించింది. ఉదాహరణకు, గాయపడిన ఉద్యోగికి అత్యవసర వైద్య చికిత్స కోసం ప్రభుత్వ అధికారి సదుపాయా చెల్లింపు అడిగే సందర్భం కావచ్చు.

b. అటువంటి అసాధారణ పరిస్థితుల్లో లంచం లేదా సదుపాయ చెల్లింపు డిమాండ్ అంగీకరించే ముందు ఉద్యోగులు వారి రిపోర్టింగ్ మేనేజర్ లేదా చీఫ్ ఎథిక్స్ కౌన్సెలర్‌ను సంప్రదించాలి. అటువంటి అసాధారణ పరిస్థితులలో ఏదైనా చెల్లింపు జరిగితే దానికి సంబంధించిన పూర్తి వివరాలు 24 గంటలలోపు చీఫ్ ఎథిక్స్ కౌన్సెలర్‌కు అధికారికంగా నివేదించాలి.

c. అటువంటి చెల్లింపు జరిపిన తేదీ నుంచి ఏడు రోజుల్లోపు సంబంధిత చట్టాన్ని అమలు చేసే అధికారం లేదా నియంత్రణ సంస్థకు లీగల్ హెడ్ ఆ విషయాన్ని నివేదించాలి.

## IX. ఆందోళలు, దర్యాప్తులు నివేదించడం

a. ఏదైనా లంచం లేదా అవినీతికి సంబంధించిన వ్యవహారం లేదా ఏబీఏసీ విధానం లేదా వర్తించే ఏబీఏసీ చట్టానికి సంబంధించిన ఆందోళనలు ఉంటే వాటిని లేవనెత్తేలా ప్రతీ ఉద్యోగిని ప్రోత్సహించడం జరుగుతుంది. ఒక నిర్దిష్ట చర్య, లంచం లేదా అవినీతి కిందకు వస్తుందా అనే విషయం వారికి తెలియకుంటే లేదా వారికి ఏవైనా ఇతర ప్రశ్నలు ఉంటే, వాటిని సంబంధిత రిపోర్టింగ్ మేనేజర్, ecounsellor@tataprojects.com లోచీఫ్ ఎథిక్స్ కౌన్సెలర్‌ను సంప్రదించాలి

b. టీపీసీసీలోని రైజింగ్ కన్సర్న్స్ యంత్రాంగం ద్వారా లేదా విజిల్ బ్లోయర్ విధానం కింద ఉద్యోగులు చీఫ్ ఎథిక్స్ కౌన్సెలర్‌కు ఆందోళనలు లేదా ప్రశ్నలను తెలియజేయవచ్చు.

c. సదుద్దేశంతో ఏ ఉద్యోగి అయినా ఏబీఏసీ పాలసీ కింద ఉల్లంఘనను నివేదించినట్టు అయితే వారిపై ఎటువంటి వేధింపు, ప్రతీకార చర్య లేదా ఉద్యోగపరంగా ఎటువంటి ప్రతికూల చర్యలు ఉండవు.

d. ఏబీఏసీ విధానం ప్రకారం సంభావ్య లేదా వాస్తవ ఉల్లంఘన(ల) గురించి నివేదించినబఆందోళన(ల) పై చీఫ్ ఎథిక్స్ కౌన్సెలర్ దిగువ పేర్కొన్న తగిన చర్యలు తీసుకుంటారు:

**దర్యాప్తు**

i. ఏబీఏసీ విధానం కింద ఫిర్యాదు చేసిన సంభావ్య ఉల్లంఘనపై చీఫ్ ఎథిక్స్ కౌన్సెలర్ ద్వారా లేదా వారి పర్యవేక్షణతో విచారణ లేదా దర్యాప్తు నిర్వహించాలి. ఆ విచారణ లేదా దర్యాప్తు లక్ష్యం వాస్తవాలను గుర్తించడమై ఉండాలి.

ii. అన్ని దర్యాప్తులు సహజ న్యాయ సూత్రాలను పాటించాలి. దర్యాప్తు బృందం ముందు తమ వాదనను వినిపించే అవకాశం సంబంధిత ఉద్యోగులకు కల్పించేలా చూడాలి.

iii. నివేదించబడిన అంశాలను పరిశీలన జరపడానికి సరైన జ్ఞానం మరియు నైపుణ్యాలు కలిగిన నిపుణులను నియమించవచ్చు.

iv. దర్యాప్తు ప్రక్రియ, నివేదికను గోప్యంగా ఉంచాలి. వర్తించే చట్టం లేదా కంపెనీ ప్రామాణిక దర్యాప్తు ప్రక్రియ ప్రకారం "తెలుసుకోవాల్సిన అవసరం" ఉన్న వ్యక్తులకు మాత్రమే అది తెలియజేయాలి.

**దిద్దుబాటు చర్య:** అవసరమైతే అమలు చేసేందుకు దిద్దుబాటు చర్యలు తగిన మేనేజర్లు, అధికారులు, ఉద్యోగులకు నిర్దేశించడం లేదా సూచించడం జరుగుతుంది.

**క్రమశిక్షణా చర్య:** సంబంధిత వాటాదారుల నుంచి సమాచారాన్ని తీసుకున్న తర్వాత తప్పిదానికి పాల్పడిన ఉద్యోగిని సర్వీస్ నుంచి సస్పెండ్ చేయడం, తొలగించడం సహా వాటికే పరిమితం కాకుండా తగిన క్రమశిక్షణా చర్యను చీఫ్ ఎథిక్స్ కౌన్సెలర్ కూడా సిఫార్సు చేస్తారు. అట్టి ఉల్లంఘన నేర స్వభావం కలిగినది అని భావించిన పక్షంలో వర్తించే చట్టం ప్రకారం సంబంధిత అధికారులకు ఆ విషయాన్ని చీఫ్ ఎథిక్స్ కౌన్సిలర్ తెలియజేస్తారు. క్రిమినల్ లేదా రెగ్యులేటరీ ప్రొసీడింగ్స్ సందర్భంలో సదరు ఉద్యోగి సంబంధిత అధికారులకు సహకరించాలి. తప్పిద స్వభావం, పరిమాణం ఆధారంగా చీఫ్ ఎథిక్స్ కౌన్సెలర్ అటువంటి వాటిపై సివిల్ మరియు/లేదా క్రిమినల్ ప్రొసీడింగ్ చేపట్టమని బోర్డుకు సిఫారసు చేయవచ్చు.

## X. పెనాల్టీలు

1. ఏబీఏసీ విధానాన్ని ఎవరైనా ఉద్యోగి ఉల్లంఘించినట్టు అయితే అది తీవ్రమైన అంశంగా పరిగణించడం జరుగుతుంది. అట్టి వాటిపై వర్తించే చట్టం, ఉద్యోగ నిబంధనల ప్రకారం ఉద్యోగం నుంచి తొలగించడం సహా దానికి పరిమితం కాకుండా క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుంది

2. లంచం చట్టరీత్యా నేరం. ఉద్యోగులు తాము లంచం ఇచ్చినా లేదా లంచం వ్యతిరేక, అవినీతి నిరోధక చట్టాలకు విరుద్ధంగా వారు అలా చేయమని మరొకరికి అధికారం ఇచ్చినా, సహాయం చేసినా లేదా కుట్ర చేసినా వారు దానికి జవాబుదారీగా ఉంటారు. చట్టాన్ని ఉల్లంఘించిన వ్యక్తికి జైలు శిక్ష, ప్రొబేషన్, ఆర్థిక జరిమానాలు (అట్టివాటిని కంపెనీ చెల్లించదు) ఉంటాయి. ఉదాహరణకు, పీసీఏ కింద జరిమానాతో (చెల్లించాల్సిన గరిష్ట జరిమానాపై పరిమితి లేదు) పాటు 3 సంవత్సరాల నుంచి 7 సంవత్సరాల శిక్ష ఉంటుంది.

## XI. ఏబీఏసీ విధాన సవరణ

**ఏబీఏసీ విధానాన్ని ఎప్పటికప్పుడు మార్చేందుకు మరియు/లేదా సవరించే అధికారం కంపెనీ కలిగి ఉంది.**

## అనుబంధం A – సంబంధిత నిబంధనలు

యునైటెడ్ స్టేట్స్ ఫారిన్ కరప్ట్ ప్రాక్టీసెస్ యాక్ట్ (ఎఫ్‌సీపీఏ), యునైటెడ్ కింగ్‌డమ్ బ్రైబరీ యాక్ట్ (యూకేబీఏ), అవినీతి నిరోధక చట్టం, 1988 (పీసీ చట్టం), ప్రపంచవ్యాప్తంగా ఉన్న అనేక ఇతర లంచాలు, అవినీతి నిరోధక (ఏబీఏసీ) చట్టాలు, నిబంధనలు లంచం, అవినీతిని చట్టవిరుద్ధమని ప్రకటించి నిషేధిస్తున్నాయి, ఈ నిబంధనలు ఉల్లంఘించినట్టు అయితే ఫైన్లు, జరిమానాలు, పరువు నష్టం వంటి నేర బాధ్యతలకు దారి తీస్తుంది. ఈ నిబంధనల ముఖ్య సారాంశం దిగువన పొందుపరచడం జరిగింది. వీటికి సంబంధించి పనిచేసే దేశంలోని నిబంధనలు, అమల్లో ఉన్న నియమాలు గురించి తెలుసుకునేందుకు ఆయా దేశ ప్రభుత్వాల వెబ్‌సైట్లు చూడటం లేదా న్యాయనిపుణుల నుంచి తెలుసుకోవడం మంచిది.

### 1. ఫారిన్ కరప్ట్ ప్రాక్టీసెస్ యాక్ట్ (ఎఫ్‌సీపీఏ)

FCPA అమెరికాలో 1977లో అమలులోకి వచ్చింది. ఇందులో అకౌంటింగ్, లంచానికి వ్యతిరేక నిబంధనలు ఉన్నాయి. అమెరికాకు చెందిన వ్యక్తులు, (దేశీయ సంస్థలు), యునైటెడ్ స్టేట్స్‌కు చెందిన, యునైటెడ్ స్టేట్స్‌లోని స్టాక్ ఎక్స్ఛేంజీలలో లిస్ట్ అయిన విదేశీ పబ్లిక్ కంపెనీలు, లేదా సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ కమిషన్ (ఇష్యూయర్స్) ప్రకారం కాలానుగుణ నివేదికలు దాఖలు చేసే సంస్థలు, విదేశీ వ్యక్తులు, యునైటెడ్ స్టేట్స్ (ప్రాదేశిక అధికార పరిధి) హద్దుల్లోని సంస్థలు వ్యాపారాన్ని పొందేందుకు లేదా నిలబెట్టుకునేందుకు విదేశీ అధికారులకు అవినీతి చెల్లింపులు జరపడాన్ని ఈ చట్టం నిషేధిస్తుంది.

అకౌంటింగ్ నిబంధనల ప్రకారం జారీ చేసేవారు కచ్చితమైన పుస్తకాలు, రికార్డులు కలిగి ఉండటమే కాదు అంతర్గత అకౌంటింగ్ నియంత్రణలకు తగిన వ్యవస్థను రూపొందించడం, నిర్వహించడం అవసరం. ఉద్దేశపూర్వకంగా పుస్తకాలు, రికార్డులను తప్పుగా రాయడం లేదా తెలిసి వాటిని తప్పుగా మార్చడం లేదా అంతర్గత నియంత్రణల వ్యవస్థ అమలులో వ్యక్తులు, వ్యాపారాల వైఫల్యాన్ని ఈ నిబంధనలు నిషేధిస్తున్నాయి. డిపార్ట్‌మెంట్ ఆఫ్ జస్టిస్ (డీఓజె), సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ కమిషన్ (ఎస్ఈసీ) ఎఫ్‌సీపీఏ అమలు చేసే అధికారం కలిగి ఉంటాయి. ఉల్లంఘనలకు పాల్పడిన కంపెనీలు, వ్యక్తులకు రకరకాల క్రిమినల్, సివిల్ జరిమానాను ఎఫ్‌సీపీఏ నిర్దేశిస్తోంది.

కార్పోరేట్ బాధ్యతకు సంబంబధించిన సాధారణ సూత్రాలు ఎఫ్‌సీపీఏకి వర్తిస్తాయి. కాబట్టి ఒక కంపెనీ డైరెక్టర్లు, అధికారులు, ఉద్యోగులు లేదా ఏజెంట్లు వారి ఉద్యోగ పరిధిలో పనిచేసినప్పుడు, కంపెనీకి ప్రయోజనం చేకూర్చేందుకు అది కనీసంగా పాక్షికంగా ఉన్నప్పటికీ, నిర్దేశించిన ఎఫ్‌సీపీఏ ఉల్లంఘనలకు పాల్పడినప్పుడు ఆ కంపెనీ దానికి బాధ్యత వహించాల్సి ఉంటుంది. అదే విధంగా, ఇతర చట్టాల తరహాలో కార్పోరేట్ బాధ్యతను నిర్వర్తించడంలో మాతృసంస్థ, దాని వారసుల తీరును డీఓజె, ఎస్ఈసీ, మదింపు చేస్తాయి. ఎఫ్‌సీపీఏ అకౌంటింగ్ నిబంధనలు "జారీదారులు"కు నిర్దేశించబడినప్పటికీ, జారీదారుల పుస్తకాలు, రికార్డుల పరిధిలోకి దాని ఏకీకృత అనుబంధ సంస్థలు, అనుబంధ సంస్థలు కూడా ఉంటాయి. సబ్సిడరీలు లేదా అనుబంధ సంస్థలు సహ విదేశీ అనుబంధ సంస్థలు, జాయింట్ వెంచర్లు అన్ని కూడా అకౌంటింగ్ నిబంధనలకు అనుగుణంగా వ్యవహరించేలా తన నియంత్రణలో ఉండేలా చూసుకోవాల్సిన బాధ్యత జారీచేసే వారిపై ఉంటుంది.

### 2. యు.కె.బ్రైబరీ యాక్ట్ (యూకేబీఏ)

బ్రైబరీ యాక్ట్ 2010 యునైటెడ్ కింగ్‌డమ్‌లో (యూకే) 1 జులై, 2011 నుంచి అమల్లోకి వచ్చింది. లంచం, లంచం ఇవ్వడం లేదా ఇస్తానని వాగ్దానం చేయడం (క్రియాశీల లంచం), లంచం అభ్యర్థించడం, లంచం స్వీకరించడం లేదా తీసుకుంటానని అంగీకరించడం (నిష్క్రియ లంచం) వంటి రెండు సాధారణ నేరాల ప్రస్తావన ఈ చట్టంలో ఉంది. వాణిజ్యపరమైన లంచానికి సంబంధించి ప్రత్యేకంగా ప్రస్తావించే మరో రెండు నేరాలు కూడా ఇందులో ఉన్నాయి. వ్యాపారం లేదా వ్యాపార నిర్వహణలో

ప్రయోజనం పొందేందుకు లేదా నిలిపి ఉంచుకోవడం కోసం విదేశీ ప్రభుత్వ అధికారికి లంచం ఇవ్వడానికి సంబంధించిన నేరాన్ని సెక్షన్ 6 తెలియజేస్తుంది. వ్యాపార సంస్థ తరఫున లంచాన్ని నివారించనందుకు కొత్త కార్పొరేట్ బాధ్యతను సెక్షన్ 7 నిర్దేశిస్తుంది.

చట్టంలోని సెక్షన్ 12 ప్రకారం యూకేలో జరిగిన నేరాలపై న్యాయస్థానాలు అధికార పరిధిని కలిగి ఉండటమే కాదు యూకే వెలుపల చేసిన నేరాలపై కూడా న్యాయస్థానాలు అధికార పరిధి కలిగి ఉంటాయి. వాటికి పాల్పడే వ్యక్తి బ్రిటీష్ జాతీయుడు లేదా యూకేలో ఉండే సాధారణ నివాసి కావడం, యూకేలో లేదా స్కాటిషన్ భాగస్వామ్యంతో నెలకొల్పిన సంస్థ విలీనమైన సంస్థ లేదా స్కాటిష్ భాగస్వామ్యం కలిగి ఉండాలి. ఒక వాణిజ్య నేరానికి పాల్పడినట్లు గుర్తించినట్టు అయితే ఆ సంస్థ జరిమానా విధించబడుతుంది. ఒకవేళ ఎవరైనా వ్యక్తి నేరానికి పాల్పడినట్టు అయితే ఆ వ్యక్తికి గరిష్టంగా 10 సంవత్సరాల జైలు శిక్ష లేదా జరిమానా లేదా రెండూ విధించవచ్చు.

### 3. అవినీతి నిరోధక చట్టం, 1988 (పి.సి.చట్టం) భారత్

ప్రభుత్వ విభాగాల్లో అవినీతిని నిరోధించేందుకు, అవినీతి కార్యకలాపాలకు పాల్పడే ప్రభుత్వ ఉద్యోగులను ప్రాసిక్యూట్ చేసి శిక్షించేందుకు అవినీతి నిరోధక చట్టం, 1988 (పి.సి.చట్టం) రూపొందించడం జరిగింది. ఒక సవరణ (సవరణ చట్టం) రూపొందించి దీన్ని 26 జూలై 2018 నుంచి అమలులోకి తీసుకురావడం జరిగింది.

సవరణ చట్టం ప్రకారం ప్రభుత్వ ఉద్యోగి తన విధిని తప్పుగా లేదా మోసం చేసేలా లేదా అలా వ్యవహరించడం లేదా అలాంటి పనికి సహకరించడం లేదా చేసేందుకు లేదా చేసేందుకు ప్రేరేపించే ఉద్దేశంతో ఎవరైనా ఒక వ్యక్తి నుంచి ఏదైనా 'అనుచిత ప్రయోజనాన్ని' పొందడం లేదా అంగీకరించడం లేదా పొందేందుకు ప్రయత్నించే ఏ ప్రభుత్వోద్యోగికి అలాంటి పని చేసినందుకు కనీసం 3(మూడు) సంవత్సరాల నుంచి గరిష్ఠంగా 7 (ఏడు) సంవత్సరాల వరకు జైలుశిక్షతో పాటు జరిమానా విధించడం జరుగుతుంది. సవరణ చట్టం ప్రకారం 'అనుచిత ప్రయోజనం' అంటే చట్టబద్ధమైన పారితోషికం కాకుండా ఏదైనా ప్రతిఫలం (ధనసంబంధమైన ప్రతిఫలం లేదా ధనంతో అంచనా వేయగలిగే ప్రతిఫలాలు) వస్తాయి.

సవరణ చట్టం ప్రకారం, ప్రభుత్వోద్యోగికి ఒక వ్యక్తి అనుచిత ప్రయోజనం కల్పించడం అనేది నేరంగా పరిగణించడం జరుగుతుంది. దానిని 7 (ఏడు) సంవత్సరాల వరకు జైలు శిక్ష లేదా జరిమానా లేదా రెండూ విధించదగిన నేరంగా పరిగణించడం జరుగుతుంది. అనుచిత ప్రయోజనం కల్పించాలని ఒకవేళ సదరు వ్యక్తిని బలవంతం/ ఒత్తిడి చేసి ఇచ్చేలా చేసినట్టైతే, అట్టి విషయాన్ని సదరు వ్యక్తి అలా చేసిన 7 (ఏడు) రోజులలోపు సంబంధిత అధికారికి నివేదించినట్లయితే, వారు దానికి బాధ్యత వహించాల్సి ఉండదు.
సవరణ చట్టం ప్రకారం ప్రభుత్వ ఉద్యోగికి ఒక వాణిజ్య సంస్థ లంచం ఇవ్వడం నేరంగా పరిగణించడం జరుగుతుంది. ఇందులో వాణిజ్య సంస్థ అంటే భారత్‌లో వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తున్న సంస్థ లేదా భాగస్వామ్య సంస్థ మాత్రమే కాదు భారతదేశంలో కార్యకలాపాలు నిర్వహిస్తున్న భారతదేశం వెలుపలి ఏర్పాటైన లేదా నెలకొల్పబడిన భాగస్వామ్య సంస్థ కూడా దీని పరిధిలోకి వస్తుంది. సవరణ చట్టంలో వాణిజ్య సంస్థలు, వాటితో సంబంధం ఉన్న వ్యక్తులు పాల్పడే నేరాలకు నిర్దిష్ట నిబంధన ఉంది. అవినీతి నిరోధక చట్టంలో పొందుపరిచిన నేరాల్లో దేనినైనా ఒక వాణిజ్య సంస్థ పాల్పడినట్టు అయితే, ఆ నేరం జరిగేలా సమ్మతి లేదా సహకరించిన ప్రతి డైరెక్టర్, మేనేజర్, సెక్రటరీ లేదా ఇతర అధికారి అవినీతి నిరోధక చట్టం ప్రకారం బాధ్యత వహించాలి.

## అనుబంధం –B – ఎర్ర జెండా సూచికలు

ఇక్కడ సుదీర్ఘమైన జాబితాను పొందపరిచే వీలు లేదు కాబట్టి ఉద్యోగి జాగ్రత్తగా ఉండాల్సిన కొన్ని ప్రశ్నించదగిన లావాదేవీలు లేదా సందర్భాలను ఇక్కడ ఉదహరించడం జరిగింది. ఇవి ఉమ్మడిగా ఉండవచ్చు లేదా వేర్వేరుగానూ ఉండవచ్చు. ఇవి కనిపించినప్పుడు వెంటనే రిపోర్టింగ్ మేనేజర్ లేదా చీఫ్ ఎథిక్స్ కౌన్సిలర్‌కు ఎర్ర జెండా పంపించాలి.

i. ఒక ఒప్పందానికి థర్డ్ పార్టీ కన్సల్టెంట్‌ని ఉపయోగించడం అవసరమై, అక్కడ థర్డ్ పార్టీ ముఖ్య వ్యక్తి లేదా యజమాని ప్రభుత్వ అధికారి అయితే;

ii. వ్యాపారానికి అర్హతలు లేదా వనరులు లేవు అంటే సంభావ్య వ్యాపార భాగస్వామిలో సేవలు అందించే నిర్వహించగల సామర్థ్యం కనిపించడం లేదు. మోసపూరిత సర్వీస్ కాంట్రాక్ట్ ద్వారా లంచం లేదా అవినీతి కార్యకలాపాల కోసం కన్సల్టింగ్ ఒప్పందం లేదా ఇతర ఏర్పాట్లు లేదా లంచం లేదా అవినీతి కార్యకలాపాలలో పాల్గొనడానికి విలక్షణమైన పద్ధతులు అనుసరించడం;

iii. విజయానికి గ్యారెంటీలు అందించే ఎవరైనా సంభావ్య భాగస్వామి లేదా లైసెన్సులు లేదా ఇతర ప్రభుత్వ ఆమోదం పొందే సామర్థ్యాన్ని కలిగి ఉన్నానని క్లెయిమ్ చేస్తూ ఆ లక్ష్యసాధన కోసం చట్టబద్ధమైన పద్ధతి వివరణ అందించకపోవడం;

iv) అసాధారణ చెల్లింపు విధానాలు లేదా ఆర్థిక ఏర్పాట్లతో కూడిన లావాదేవీలు. దీని ప్రకారం అసాధారణంగా అధిక కమీషన్లు చెల్లించాలని అభ్యర్థించడం అవినీతికి హెచ్చరిక సంకేతం. బహుళ బ్యాంకు ఖాతాలు, విదేశీ బ్యాంకుల్లో కమీషన్ జమ చేయాలనే అభ్యర్థనల వంటివి ఉంటే అదనపు పరిశీలన చేపట్టడం సహేతుకంగా ఉంటుంది.

v) ప్రతిపాదిత ఒప్పందంలో ఏబీఏసీ లేదా యాంటీ మనీ లాండరింగ్ నిబంధనను అంగీకరించడానికి నిరాకరించే సంభావ్య థర్డ్ పార్టీ;

vi) ముందస్తు నిశిత పరిశీలనలో సంభావ్య కౌంటర్‌పార్టీకి లంచాలు ఇవ్వడం లేదా ఇతర చట్టాలు ఉల్లంఘించడం లేదా అసాధారణంగా నిర్మాణాత్మక లావాదేవీలలో పాల్గొనడం వంటి వాటికి ఖ్యాతి ఉందని స్పష్టమైనప్పుడు.

vii) సంభావ్య కౌంటర్‌పార్టీ లేదా అనుబంధ ప్రాజెక్ట్‌లో చెల్లింపుల హెచ్చు లేదా సందేహాస్పద పాత్ర;

viii) ప్రతిపాదిత థర్డ్ పార్టీ తన మాతృసంస్థ వివరాలు వెల్లడించేందుకు నిరాకరించడం లేదా అందించడంలో విఫలం కావడం తన ఫీజులను పంచుకునే వెల్లడించని ప్రిన్సిపాల్స్, అనుబంధ వ్యక్తులు లేదా సబ్ కాంట్రాక్టర్లు ఉన్నప్పుడు.

ix) ప్రతిపాదిత ఒప్పందం ప్రకారం అభ్యర్థించిన పుస్తకాలు, రికార్డులు చూపేందుకు థర్డ్ పార్టీ నిరాకరించడం.

x) వ్యాపార విషయానికి సంబంధించి విచక్షణాధికారం కలిగిన ఒక ప్రభుత్వ అధికారి ఒక నిర్దిష్ట థర్డ్ పార్టీ, కంపెనీ లేదా వ్యక్తిని ఎంపిక చేయాలని లేదా కుదుర్చుకోవాలని సదరు ప్రభుత్వ అధికారి సూచించడం, అభ్యర్థించడం, కోరడం, నొక్కి చెప్పడం లేదా డిమాండ్ చేయడం.

xi) కంపెనీ ప్రమేయం లేకుండా ప్రభుత్వ అధికారులతో వ్యవహరించాలని థర్డ్ పార్టీ పట్టుబట్టినప్పుడు.

xii) మార్కెట్ రేటుతో పోలిస్తే థర్డ్ పార్టీకి అందించిన ఫీజు, కమీషన్ లేదా పరిమాణ డిస్కౌంట్ అసాధారణంగా ఎక్కువగా ఉన్నప్పుడు.

xiii) లంచాలు చెల్లించడంలోనూ, లంచాలు పుచ్చుకోవడంలోనూ, ప్రభుత్వ అధికారులతో ప్రత్యేక సంబంధాలు కలిగి ఉన్నట్టు ఖ్యాతి కలిగినప్పుడు.

## అనుబంధం –C – ఉద్యోగి ముసాయిదా డిక్లరేషన్

- దిగువ సంతకందారునైనా నేను ఇందుమూలంగా ధ్రువీకరిస్తున్నది ఏమిటంటే,
- నేను కంపెనీ ఏబీఏసీ విధానాన్ని చదివి అర్థం చేసుకున్నాను.
- కంపెనీలో ఉద్యోగం చేస్తున్న సమయంలో ఏబీఏసీ విధానానికి కట్టుబడి ఉంటానని ప్రమాణం చేస్తున్నాను.
- కంపెనీలో నేను ఉద్యోగం చేస్తున్న కాలంలో నా విధి నిర్వహణలో లేదా కంపెనీ తరపున వ్యవహరించేటప్పుడు లేదా నా వ్యక్తిగత హోదాలో నా విధులు నిర్వర్తించేటప్పుడు ఏబీఏసీ విధానంలో అర్థం చేసుకున్న మేరకు నేను ఎటువంటి లంచం లేదా అవినీతి కార్యకలాపాల్లో పాల్గొనడం లేదా పాల్గొనే ప్రయత్నం నేను చేయను.
- ఒకవేళ ఏబీఏసీ విధానాన్ని అనుసరించని సందర్భాలు చోటుచేసుకుంటే వెంటనే అట్టి ఉల్లంఘనను కంపెనీలోని సంబంధిత అధికారులకు వెంటనే తెలియజేస్తాను.

ఉద్యోగి పేరు ______________________

ఉద్యోగి కోడ్ ______________________

హోదా ______________________

డిపార్టుమెంట్ ______________________

తేదీ ______________________

సంతకం ______________________